జగనన్నతోనే గిరిజనుల అభ్యున్నతి

- మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమానికి విశేష స్పందన
- నాయకుల విస్తృత పర్యటన


బొర్రాలో ప్రచారం చేస్తున్న నాయకులు


లివిటిలో గిరిజనులతో మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు


గ్రామస్తులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నాయకులు


అడుగులపుట్టులో స్థానికులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు, నాయకులు


చిన్న తమ్మింగులలో గ్రామస్తులతో నాయకులు

అనంతగిరి: మండలంలోని టోకూరు, బొర్రా పంచాయతీల్లో లింబగూడ, బొరిబొరివలస, ముప్వంవలస, బొర్రా, కటికి, కొత్యంసిమిడి, జీరుగెడ్డ తదితర గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆధ్వర్యంలోని మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఐదేళ్లలో ప్రజా సంక్షేమ పాలన అందించిన జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. సర్పంచ్ సన్యాసిరావు, జేసీఎస్ కన్వీనర్ నవీన్, ప్రధాన కార్యదర్శులు శెట్టి లక్ష్మణ్, డానియేలు, జేఏసీ జిల్లా కో–ఆర్డినేటర్ బి.గంగులు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంగరాజు, మధుసూదన్, నర్సింగరావు, దేవా తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని అడుగులపుట్టు పంచాయతీ సీకరిపుట్టు, తొరంగులు, సంపంగిపుట్టు, తమరడ, గొందికోడాపుట్టు, లక్ష్మీపేట పంచాయతీ కప్పాడ, లుంగతంగి గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, స్థానిక నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిను వివరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో గడప దాటకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీలను నమ్మవొద్దన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మాజీ జెడ్పీటీసీ జర్సింగి గంగాభవాని, సీకరి సర్పంచ్ గుల్లేలు కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ పోయిభ కృష్ణారావు, మాజీ సర్పంచ్ కొర్రా అనిత, నాయకులు కనకరాజు, లక్ష్మణరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జర్జుల, బూసిపుట్టు, కుమడ, బాబుశాల పంచాయతీల్లో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో శుక్రవారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదవాడి గడపకు సంక్షేమాన్ని అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు పోర్తిమ, రమేష్, రాజమ్మ, బంగారమ్మ, ముత్తమ్మ, ఎంపీటీసీ పార్వతమ్మ, రాముతమ్మ, నాయకులు అప్పారావు, జగబంధు, రాంప్రసాద్, ప్రసాద్, జగన్నాథంపడాల్, దాసు, పులిరాజు, మంగ్లన్న తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ (అరకులోయటౌన్): మండలంలోని కొర్రాయి పంచాయతీ గత్తరజిల్లెడ, కొసిగుడ, రత్తెలగుడ గ్రామాల్లో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, మన్య ప్రాంతాభివృద్ధికి పెద్దపీట వేసిన సీఎం జగనన్నకు అందరూ అండగా నిలవాలన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, జేసీఎస్ కన్వీనర్ గణపతి, నాయకులు సింహాచలం, కృష్ణారావు, నరేష తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని సంతారి, రాప, బాకురు పంచాయితీల్లో లివిటి, గొందిరాప, బురదగుమ్మి, బండిచింత, కంసలగొంది, కుక్కిసా, కూతంగి, తాడిపుట్టు, రీడేబంద, కోటగుమ్మ గ్రామాల్లో ఎంపీపీ కూడా రాజుబాబు శుక్రవారం పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని గ్రామస్తులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన సీఎం జగనన్నకు అందరూ అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శోభ ధర్మయ్యదొర, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కంబిడి చిన్నబ్బి, నాయకులు మత్స్యలింగం, నైని సత్తిబాబు, చిన్నేశ్వరరావు, మురళి, మహేష్, సింహాచలం, చిన్నయ్య, రాజారావు, కృష్ణమూర్తి, శ్రీను, రాంబాబు, పద్మారావు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొత్తపల్లి గీతను ఓడిస్తాం

గూడెంకొత్తవీధి: కొత్తపల్లి గీతను ఓడిస్తామని ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర చెపాపరు.ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ కూటమీ అభ్యర్థులను ఏజెన్సీ నుంచి తరిమికొట్టాలన్నారు. అవినీతి కేసును ఎదుర్కొన్న గీతను ఓడించేందుకు ఆదివాసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు అనిల్‌కుమార్ ,సుబ్బారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరాజు పర్యటన నేడు

జి.మాడుగుల: మండలంలో గెమ్మెలి, గడుతూరు పంచాయతీల్లో బర్సింగిమెట్ట, సంపంగిపుట్టు, తోకరాయి, సుర్లపాలెం,బొబ్బంపాడు గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు పర్యటించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు తెలిపారు. మండలంలో గల జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఏఎంసీ చైర్మన్, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, వివిధ నామినెటెడ్ పదవుల్లో ఉన్నవారు, గృహసారధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

204 గ్రామాల్లో మలేరియా పిచికారీ పనులు


కార్యక్రమంలో సూచనలిస్తున్న అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ

అనంతగిరి: మొదటి, రెండు విడతల్లో 204 గ్రామాల్లో మలేరియా పిచికారీ స్ప్రెయింగ్ చేపడుతున్నామని, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారయణ తెలిపారు. మండలంలోని కాశీపట్నం వద్ద అనంతగిరి, లంగుపర్తి, భీమవారం, పినకోట పీహెచ్‌సీల సిబ్బందికి మలేరియా పిచికారీ స్ప్రెయింగ్‌పై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 రోజుల పాటుగా పిచికారీ పనులు చేపడతామన్నారు. మలేరియా కేసులు అధికంగా నమోదై గ్రామాల్లో ముందస్తు పిచికారీ స్ప్రెయింగ్ పనులు చేపడతామన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి బాబూరావు, ఎంపీహెచ్‌ఈవో నందయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

అనంతగిరి: మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ వద్ద పంచాయతీ ఆధ్వర్యంలోని ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎండకాలం కావడంతో ప్రయాణికులు, స్థానికులు సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. సచివాలయం కార్యదర్శి బాలు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు వితరణ


బాధిత కుటుంబాలకు వంట సామగ్రి అందజేస్తున్న ఉపాధ్యాయులు

చింతూరు: తమ పాఠశాల పక్కనే ఉన్న ఇళ్లు అగ్నికి ఆహుతవడంపై ఉపాధ్యాయులు స్పందించి, బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. ఇటీవల చింతూరు మండలం మల్లెతోటలో ఆశ్రమ పాఠశాల పక్కనే ఉన్న ఐదు తాటాకిళ్లు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి. దీంతో ఆశ్రమ పాఠశాల సిబ్బంది శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రతి కుటుంబానికి బియ్యం, వంటసామగ్రి, దుస్తులు వితరణగా అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కారం చంద్రయ్య, పూరి భీమయ్య, ప్రేమకుమారి, భార్గవి, సీత, వీర్రాజు, కన్నారావు, శ్రీనివాసు, రామదాసు, భూమిరెడ్డి పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ స్థల పరిశీలన


జడ్డంగిలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఐఓసీ అధికారులు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగిలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్మించనున్న పెట్రోల్ బంక్ స్థలాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, ఇంజినీర్ సత్యారావు శుక్రవారం పరిశీలించారు. ఈ స్థలం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఎన్‌హెచ్–516 రహదారిని ఆనుకొని ఉండడంతో నేషనల్ హైవే అథారిటీ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందాల్సి ఉందని ఐటీసీ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. ఈ బంకు నిర్మాణానికి కేటాయించిన స్థలం పొడవు వెడల్పులను పరిగణనలోకి తీసుకొన్నారు. బంకు నిర్మాణానికి 25 సెంట్ల భూమి అవసరం కాగా రెవెన్యూ అధికారులు ఆ మేరకు స్థలాన్ని జీసీసీకు అప్పగించినట్టు చెప్పారు. ఈ స్థలం కొలతలను, పరిసరాలకు చెందిన వివరాలను కలెక్టర్ తదితర ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. రంపచోడవరం డివిజన్ జీసీసీ డీఎం పార్వతీశ్వరరావు, మేనేజర్ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు


సీతపల్లి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

అడ్డతీగల: సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో మన్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ప్రధాన కూడళ్ల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. అడ్డతీగల మండలంలోని ఇటు ఏలేశ్వరం రూటుతో పాటు అటు డివిజన్ కేంద్రమైన రంపచోడవరం వైపు గంగవరం వరకూ ఇటు వై.రామవరం వైపు రహదారులపై అధికారులు సోదాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధాన కూడళ్లు అయిన వేటమామిడి జంక్షన్, అడ్డతీగలలోని సీతపల్లి జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేసి, ప్రయాణికుల లగేజీలను సోదా చేశారు. డబ్బు,అక్రమ మద్యం రవాణాను నిరోధించడానికి ఈ తనిఖీల్లో ప్రధానంగా దృష్టి సారించినట్టు అధికారులు చెబుతున్నారు.


మట్టి నమూనా సేకరణను పరిశీలిస్తున్న ఏవో ఉమాదేవి

భూసార పరిరక్షణపై అవగాహన

కొయ్యూరు: రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏవో ఉమాదేవి రైతులకు సూచించారు.ఆమె శుక్రవారం డొనూరు రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. భూమిలో ఉండే పోషకాలపై అవగాహన కల్పించారు. రైతులు ఎవరైనా వారి భూముల నుంచి సేకరించిన మట్టి నమూనాలను సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో అందిస్తే వాటిని పరీక్షిస్తామన్నారు. వీఏఏ రాజేష్, ఎంపీఈవోలు మాధవి, సత్తిబాబు ఉన్నారు.

75 మందికి వైద్య పరీక్షలు


శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ యామినిప్రియ

రాజవొమ్మంగి: మండలంలోని వాతంగి, కొమరాపురం గ్రామాల్లో శుక్రవారం జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో 75 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వీరిలో ఆరుగురు గర్భిణులు, 8 మంది బాలింతలు ఉన్నారని, బీపీ, సుగర్ సమస్యలతో బాధపడుతున్న రోగులకూ సేవలందించినట్టు జడ్డంగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ యామినిప్రియ చెప్పారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశామన్నారు. హెచ్.వి. చిన్నయమ్మ, ఎంపీహెచ్‌ఏ శామ్యూల్, డీఈఓ శ్రీనివాస్, ఏఎన్ఎం, ఆశ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట


పూజల్లో పాల్గొన్న భక్తులు

కొయ్యూరు: చింతవానిపాలెం రామాలయంలో సీతారాముల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం ప్రతిష్ఠించారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. విగ్రహాల దాత, పూర్వపు ఉపాధ్యాయుడు కేవతరపు రాము, వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణపై ఫిర్యాదు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో రామాలయానికి వెళ్లే దారిని ఆక్రమణను స్థానికులు శుక్రవారం సాయంత్రం అడ్డుకున్నారు. రామాలయం దారి పక్కన ఉంటున్న కొందరు ఆలయ దారిని ఆక్రమిస్తూ నిర్మాణం చేస్తుండడంపై స్థానికులు తహసీల్దార్ రఫీజాన్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు.దీంతో రెవెన్యూ అధికారులు రామాలయ వద్దకు హుటాహుటిన చేరుకొని పనులను నిలుపుదల చేశారు.రామాలయం పరిసర ప్రాంతాలంతా ఆక్రమణకు గురవుతున్నాయని, భక్తులు ఆలయానికి వచ్చే దారిని ఆక్రమించడం తగదని, ఆలయ భూములకు రక్షణ కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు కోరుతున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు


సూచనలిస్తున్న ఎస్ఈబీ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు

అరకులోయటౌన్: అరకులోయ ఎస్ఈబీ స్టేషన్‌ను విజయవాడ ఎస్ఈబీ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు శుక్రవారం సందర్శించారు. ఎన్నికల్లో విధుల నిర్వహణపై సూచనలు చేశారు. రికార్డులు పరిశీలించారు. నిర్లక్ష్యం లేకుండా పక్కాగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు తరలించకుండా గట్టి చర్యలు చేపట్టాలని సీఐ నాగవేణికి సూచించారు. ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఎస్ఈబి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, మొబైల్ ఎస్ఐ డి.ప్రభాకరరావు, ఎస్ఈబీ ఎస్ఐ జి.సత్యనారాయణ తదితరులున్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన గిరిజన విద్యార్థులు


విజయ్


బాబీ


కె.సలోమి


భువనేశ్వరి


దివ్య


అక్షయ


సృజన


శిరీషా

జి.మాడుగుల: ఇంటర్ పరీక్షా ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. ఇందులో గురుకుల కళాశాల విద్యార్థులతో పాటు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయిర్, సెకెండియర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలిపారు. స్థానిక గురుకుల కళాశాలలో 146 మంది పరీక్షలు రాయగా 143 మంది ఉత్తీర్ణతతో 98 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 142 మందికి 142 మంది పాసై నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ పారయ్య చెప్పారు. బైపీసీ గ్రూపులో విద్యార్థి వి.మనోజ్‌కుమార్ 899మార్కులు, హెచ్ఈసీ గ్రూపులో కె.లోవరాజు 850మార్కులు సాధించినట్టు ఆయన తెలిపారు.

అనంతగిరి: మండలంలో మొదటి సంవత్సరం 134 మందికి గాను, 91మంది ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం 95 మందికి గాను, 82 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు బి.నరసింహ బైపీసీ (806 మార్కులు), జే.భారత్‌పవర్ ఎంపీసీ (756), మొదటి సంవత్సరం పి.వసంత, ఎంపీసీ (411), వై.కవిత బైపీసీ (374) మార్కులు సాధించినట్టు తెలిపారు

ముంచంగిపుట్టు: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో ప్రభుత్వ కాలేజీలో 232 మంది పరీక్షలు రాయగా 108 మంది పాసై 47శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 137 మంది పరీక్షలు రాయగా 119 మంది విద్యార్థులు పాసై 87 ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ కె.కొండన్నదొర తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విద్యార్థిని కిముడు అనురాధ (740) మార్కులు, ఎంపీసీలో కిముడు అనుషాకుమారి 735 మార్కులు సాధించినట్లు తెలిపారు.

హుకుంపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని కె.నాగలక్ష్మి (బైపీసి) 801 మార్కులతో ఉత్తీర్ణత సాదించగా రెండవ ఎం.ఈశ్వరి(హెచ్ఇసీ)797 మార్కులతో రెండవ స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు చెప్పారు. ఇంటర్ పరీక్షల్లో 440 మందికి గాను 204 మంది ఉత్తీర్ణత సాధించారని, కేజీబీవీలో 36 మందికి 33 మంది పాసైనట్టు చెప్పారు.

కొయ్యూరు: స్థానిక గురుకుల జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ 111 మంది పరీక్షలు రాయగా 93 మంది ఉత్తీర్ణులయ్యారని, 83శాతం కాగా, ఫస్ట్ ఇయర్‌లో 90 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రిన్సిపాల్ సూరిబాబు చెప్పారు. సెకండియర్ పి.విజయ్–బైపీసీ–850 మార్కులు, బాబీ–ఎంపీసీ–832 మార్కులు సాధించినట్టు తెలిపారు.

సీలేరు: స్థానిక కాలేజీలో ఇంటర్ పరీక్షల్లో 60 శాతం నమోదైనట్టు ప్రిన్సిపాల్ శంకరరావు తెలిపారు. ఫస్ట్ ఇయర్‌ల పావని(360మార్కులు), సెకండియర్‌లో సలోమి (708 మార్కులు)సాధించినట్టు చెప్పారు.

చింతపల్లిరూరల్: స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 193 మందికి 95 మంది ఉతిర్ణతతో 49.2 శాతం, రెండవ సంవత్సరంలో 224 మందికి గాను 171 మంది ఉతిర్ణతతో 76.34 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ కే.గొవిందరావు తెలిపారు. కేజీబీవీలో మొదటి సంవత్సరంలో 27 మందికి 21 మంది ఉతిర్ణత ద్వితియ సంవత్సరంలో 37 మందికి 33 మంది ఉతిర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ సుమమాధురి తెలిపారు.

రంపచోడవరం/దేవీపట్నం: రంపచోడవరంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలు ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించాయి. గురుకుల బాలికల కళాశాలలో సెకండియర్‌లో 161 మంది విద్యార్థుల్లో 143 మంది ఉత్తీర్ణత సాధించగా, 88.80 శాతం ఉత్తీర్ణత కాగా ఫస్ట్ ఇయర్‌లో 191 మందికి 156 మంది పాసై 81.60శాతం ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు.

రంపచోడవరం గురుకుల బాలుర పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 55 ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 270 విద్యార్థులు పరీక్షలు రాయగా 71 ఉత్తీర్ణులై 26శాతం ఉత్తీర్ణత, సెకండియర్‌లో 140 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 54 మంది పాసై 38శాతం ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు తెలిపారు.

దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ 52 మందికి 17 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 22 మందికి 16 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి గొర్రిపూడి లక్ష్మిప్రశాంతి 938 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్టు అధికారులు తెలిపారు.

రాజవొమ్మంగి: గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలలో సెకండియర్ 110 మందికి 84 మంది ఉత్తీర్ణ సాధించగా, ఫస్ట్ ఇయర్‌లో 127 మందికి 52 మంది పాసైనట్టు ప్రిన్సిపాల్ సలోమి చెప్పారు. సెకండియర్‌లో ఎస్.భువనేశ్వరి –బైపీసీ–890 మార్కులు సాధించినట్టు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 142 మందికి 17 మందితో 12 శాతం, సెకండియర్‌లో 111 మందికి 43 మందితో 39 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు అధికారులు తెలిపారు. సెకండియర్‌లో భవ్య మానస–వైపీసీ–972 మార్కులు, ఐనవిల్లి అక్షయ–బైపీసీ– 839 మార్కులు సాధించినట్టు చెప్పారు. ఉమన్స్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్ష రాసిన నలుగురు ఫెయిల్ అయ్యారు, సెకండ్ ఇయర్‌కు చెంది 23 మందికి 6గురు ఉత్తీర్ణతతో 28 శాతం ఫలితం నమోదైనట్టు అధికారులు చెప్పారు.

చింతూరు: స్థానిక గురుకుల కళాశాల 47.92 శాతం ఉత్తీర్ణత సాధించింది. సెకండియర్‌లో 48 మందికి 23 మంది, ఫస్టియర్‌లో 85 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారు. కళాశాలకు చెందిన కరకా కన్నారావు బైపీసీలో 865 మార్కులు సాధించాడు.


లక్ష్మి కుమారి


మహ్మద్ హీనా పర్వీన్

ఎటపాకలో: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 28 మందికి నలుగురు, సెకండియర్‌లో 19 మందికి ముగ్గురు ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో ఫస్టియర్‌లో 29 మందికి ఒక్కరు, సెకండియర్‌లో 16 మందికి నలుగురు ఉత్తీర్ణత సాధించారు.

అడ్డతీగల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 129 మందికి 10 మంది మాత్రమే ఉత్తీర్ణత కాగ, సెకండియర్‌లో 77 మందికి 12 మంది పాసైనట్టు అధికారులు తెలిపారు. స్థానిక గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం 36.36 శాతం ,ద్వితీయ సంవత్సరం 37.5 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ప్రకటించారు.

వీఆర్‌పురం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ విద్యార్థిని పి.మేఘన 749 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపల్ పి.రాజు తెలిపారు. ఎస్.సౌమ్యశ్రీ 748 మార్కులు సాధించి ద్వితియ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. సెకండియర్‌లో 22.85 శాతం ఉత్తీర్ణీత సాధించినట్టు పేర్కొన్నారు.

గంగవరం : కొత్తాడ కేజీబీవీలో 33 మందికి గాని 16 మంది ఉత్తీర్ణులై 49 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్టు ప్రత్యేకాధికారి పద్మావతి తెలిపారు. సృజన–775 మార్కులు, కె.వి.ప్రియ–773 మార్కులు సాధించినట్టు చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 24.24శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.కృష్ణ తెలిపారు. కాలేజీ నుంచి 33మందికి ఎనిమిది మంది పాసైనట్టు చెప్పారు.

కూనవరం: స్థానిక గిరిజన బాలికల గురుకులం జూనియర్ కళాశాల 85 శాతం ఉత్తీర్ణత సాధించింది. సెకండియర్‌లో కారంశిరీషా–923 మార్కులు, కారం లక్ష్మి కుమారి– 899 మార్కులు సాధించినట్టు అధికారులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో మహ్మద్ హీనా పర్వీన్– 889 మార్కులు సాధించగా, ఫస్ట్ ఇయర్‌లో ఉదయకుమార్ – 459, ప్రియ–418, ఏపీటీడబ్ల్యూఆర్ఎస్‌కు చెందిన పల్లవి– 420/440 సాధించినట్టు పేర్కొన్నారు. కేజీబీవీలో ఫస్టియర్‌లో 36 మందికి ఐదుగురు, సెకండియర్‌లో 30 మందికి ఏడుగురు ఉత్తీర్ణత సాధించినట్టు అధికారులు ప్రకటించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

సీలేరు: దారకొండ పంచాయతీ గంగవరం గ్రామంలో సీలేరు ఎస్ఐ రామకృష్ణ శుక్రవారం పర్యటించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ఎటువంటి గొడవలు, వర్గవిభేదాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎటువంటి అవకాశం లేకుండా చూడాలని, ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసు శాఖకు తెలియజేయాలన్నారు.ప్రతీ ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అనంతబాబు ఎన్నికల ప్రచారం నేడు

గంగవరం: మండలంలోని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(అనంతబాబు) శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్టు సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నెల్లిపూడి , చిన్నంపాలెం, వేములోవ, పిడతమామిడి , బి.యస్.ఆర్.పట్నం, మొల్లేరు , ఆర్.డి.పురం తదితర గ్రామాల్లో అనంతబాబు పర్యటించి ఎన్నికల ప్రచారం చేయనున్నట్టు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, హాజరై విజయవంతం చేయాలన్నారు.